FPO cell to be started soon

Hyderabad: Farmer producer organistions (FPO) cell is going to start in Telangana state agricultural marketing department from April 1, principal secretary, agriculture, C. Parthasarthi said. The SFAC in collaboration with the FICCI is organising a conference with the broad theme of *Farmer Producer Organisations for Doubling Farmers Income* to build awareness amongst various stakeholders.

1\. Deccan Chronicle Pg-6 (09-02-2019)

'Private sector must set up FPOs'

TIMES NEWS NETWORK

Hyderabad: With the government pitching for doubling of farmers' incomes, it has urged the private sector to not only support Farmer Producer Organizations (FPO) in the country by procuring from them but also identify clusters or regions where it can help set up these FPOs.

"There are around 5,000 FPOs in the country, we should work towards having 5,000 in every state... I feel it is not only the responsibility of the government to support FPOs, even the private sector should chip in and help promote FPOs by procuring from them as well as supporting them under their CSR initiatives," Neelkamal Darbari, managing director, Small Farmers' Agribusiness Consortium (SFAC), a society promoted by ministry of agriculture and farmers welfare, said at the inaugural session of 'Farmer Producer Organizations for Doubling Farmers Income,' here on Friday.

More FPOs will help farmers realise better incomes, manage market uncertainties and shortcomings of smallholding farms in the country, Darbari said, adding that the FPO model has the potential to replicate the success of the cooperative society movement in the country.

Hailing the concept of FPOs, C Parthasarathy, principal secretary, agriculture department, Telangana, pointed out the land holdings of

> There are around 5,000 FPOs in the country, we should work towards having 5,000 in every state... I feel it is not only the responsibility of the government to support FPOs
>
> **Neelkamal darbari** | MD, SFAC

farmers in Telangana have been shrinking, which means they have been becoming unviable.

"In 1975 the average farm holding was 7.5 acres, in 1985 it was 5 acres and today it is just 2.5 acres and further division of land is a possibility in future...how can we sustain farming through such small holdings... We have increased agri production, but it is not fetching the right price. For this we should assess the market to know which crop fetches what price. Also, if farmers join hands, they can bargain for a better price," he added.

Pointing out that currently, the agricultural departments of most states have no linkages with existing FPOs, he called for a mechanism that would allow agri departments to engage with FPOs for better outcomes.

"The central government has written to fertilizer companies to give their dealerships to FPOs. But the fact is that most state governments do not know about FPOs," Darbari added.

2\. Times of India Pg-13 (09-02-2019)

Meet held on doubling farmers income

A meet on the theme 'Farmer Producer Organizations for Doubling Farmers Income' was held Small Farmers' Agribusiness Consortium (SFAC) in collaboration with FICCI and APEDA at FTAPCCI Hall, Red Hills on Friday.

The objective of the conference was to build awareness amongst various stakeholders such as retailers, processors, exporters, financial institutions, state governments and others about farmer producer organisations.

C Parthasarathi, IAS, delivered a special address. Also present were SFAC Managing Director Neelkamal Darbari, Kamatan Farm Tech CEO Pravesh Sharma, among others.

Neelkamal Darbari said, "A farmer individually buys seeds, fertilisers and all the inputs needed for a good produce and sets out to the market on his own, hiring a truck, and all this involves huge expenditure. As long as we don't control the cost element, we will not be in a position to increase the income. By being collective, we can bring down the expenses and increase the income, and it is beneficial for the farmer ultimately."

Speaking on the occasion, C. Parthasarathi, said, "We would start a Farmer Producer Organisation (FPO) cell in the Agricultural marketing department of Telangana from April 1. We have increased agri production, but it is not fetching the right price. For this, we should assess the market to know which crop fetches what price and when, and accordingly, sow the crop. Also if farmers join hands, we can bargain for a better price."

3. **The New Indian Express Pg-4 (09-02-2019)**

SFAC's Rs 100 cr fund to support farmers

RAJI REDDY KASIREDDY
HYDERABAD

The Small Farmer's Agribusiness Consortium (SFAC) rated Rs 100 cr credit guarantee fund to support the Farmer Producer Organizations (FPOs) in the country.

This corpus fund provides cover to financial institutions for lending to FPOs without collateral, according to a top official of SFAC, which is an autonomous society promoted by ministry of agriculture, cooperation and farmers' welfare, government of India.

"Currently, there are only 5,000 FPOs operating in the country. More than 4,000 of them are being supported by NABARD. But, we require at least 5,000 FPOs in each state. We are there to support them to increase the revenue of farmers significantly. This corpus fund is also created to support them. FPOs can apply online for availing the benefits on our website", Neelkamal Darbari, Managing Director, SFAC said.

SFAC in association with Federation of Indian Chambers of Commerce and Industry (FICCI) and Agricultural and Processed Food Products Export Development Authority (APEDA) organized a conference on "Farmer Producer Organizations for Doubling Farmers Income" on Friday in Hyderabad.

While delivering her key note address, Neelkamal, said, "Can FPOs be converted into a movement like the cooperative movement's success. FPOs are a revolutionary and path breaking concept through which we can do something substantial for the farmers, but there is a need to realize its utility. We can make a huge difference to the farmer and change the face of farming in our country through all this,"

Highlighting the need of aggregation of farmers through the FPOs, which can help them to get the remunerative prices, C. Parthasarathi, Prinicipal secretary agriculture department, Telangana said,

"The average land holdings in Telangana have been reduced drastically to 2.5 acres per farmer from 7.5 acres in 1975. Therefore, the farmers must focus on collective farming and sell the processed and graded items than raw to get better price from the market,"

"This can only be done, when the farmers are united. Through the FPO, the farmers can leverage the power of collective bargaining. Though the production of grains has improved dramatically last year, the prices have to be increased further", he added.

Citing the failures of farmer cooperatives in the past, due to ineffective management, Parthasarathi asked FPOs to elect honest members as the CEO or Director on the board.

4. **The Pioneer Pg-2 (09-02-2019)**

TS to get FPO cell from April 1

HANS BUSINESS

Hyderabad: The Agricultural Marketing Department of Telangana will accommodatean FPO (Farmer Producer Organisations) cell,which will start from April 1, 2019, assured a senior government official.

For FPOs to be successful, the State governmenthas to be involved, as autonomous body like SFAC (Small Farmers Agribusiness Consortium) do not have the manpower at the ground level, whereas the state government has the networkto enable FPOs to function efficiently, said C Parthasarathi, Principal Secretary, Agriculture &Cooperation Department,Telangana.

Speaking on the sideline of the conference on Friday, he said, "there are several farmer-oriented programmesprovided by the government, but often the Collectors are not aware of FPOs. Hence, a mechanism has to be developed to integrate FPOs with the State government machinery, so that, these FPOs can be utilised for such initiatives."

The one-day conference on "Farmer Producer Organisations for Doubling Farmers Income,"was organised by SFAC in collaboration with Ficciand APEDA. With an aim to bring in awarenessabout FPO, amongst various stakeholders such as retailers, processors, exporters, financial institutions, state governments and others - the conference also intended to create better market and credit linkages. Nearly 15 FPOs from Telangana, Andhra Pradesh and Tamil Nadu displayed their products.

The Hans India
Pg-6 (09-02-2019)

ఎఫ్‌పీవోలతో సమన్వయానికి వ్యవస్థ ఉండాలి

వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి

ఈనాడు, హైదరాబాద్: 'రైతుల ఉత్పత్తుల సంస్థ'(ఎఫ్‌పీవో)లపై పర్యవేక్షణ, సమన్వయం అవసరమని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి సూచించారు. కేంద్ర వ్యవసాయశాఖ విభాగమైన 'చిన్న రైతుల వ్యవసాయ వాణిజ్య కూటమి'(ఎస్ఎఫ్ఏసీ), ఫిక్కీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యాప్సీ సమావేశ మందిరంలో 'రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ఎఫ్‌పీవో' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో 3 వేల మంది వ్యవసాయ, ఉద్యాన అధికారులున్నా వారికి ఎఫ్‌పీవోలతో సంబంధం లేకుండా అవి నడవటం సరికాదన్నారు. వీటిపై రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాల మధ్య సమన్వయానికి కేంద్ర వ్యవసాయశాఖ ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. నాబార్డు, ఎస్ఎఫ్ఏసీ వేర్వేరుగా వీటిని ఏర్పాటు చేస్తున్నందున ఏ సంస్థ ఏం చేస్తుందనేది అందరికీ తెలియడం లేదన్నారు. సన్న, చిన్నకారు రైతులు సంఘటితమై పనిచేయకపోతే భవిష్యత్తు ఉండదన్నారు. ఎస్ఎఫ్ఏసీ మేనేజింగ్ డైరెక్టర్ నీల్‌కమల్ దర్బారీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చిన్న రైతులు ఎక్కడికక్కడ ఎఫ్‌పీవోలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో రైతులు వీటిని ఏర్పాటుచేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకున్నారని వివరించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించటానికి ఈ కంపెనీలు మంచి మార్గమని సూచించారు.

6.

Eenadu Pg-6 (09-02-2019)

పంటా మీదే.. పైసా మీకే

- ఎఫ్‌పీవోల ఏర్పాటుతో రైతులకు మెరుగైన ఆదాయం
- భారీగా ప్రోత్సహిస్తున్న నాబార్డు, కేంద్ర వ్యవసాయశాఖ
- పంటల నుంచి ఉత్పత్తుల తయారీ, విక్రయాలు..
- తమిళనాడులో జామ తోటల ద్వారా రూ.లక్షల్లో ఆదాయం
- విత్తనాలు, ఎరువుల కొనుగోలులోనూ డబ్బు ఆదా

ఈనాడు - హైదరాబాద్

తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావటం లేదని వ్యవసాయదారులు ఆవేదన చెందాల్సిన అవసరం ఇక మీదట ఎంత మాత్రం లేదని 'రైతుల ఉత్పత్తుల సంస్థ' (ఎఫ్‌పీవో)లు నిరూపిస్తున్నాయి. పాడి పశువులు, పంటలు, పండ్ల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో ఆదాయాన్ని పెంచుకోవచ్చంటూ సరికొత్త మార్గాన్ని రైతులకు ఈ సంస్థలు చూపుతున్నాయి. రైతుల ఆదాయాన్ని 2022కల్లా రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఎఫ్‌పీవోల ఏర్పాటును నాబార్డు, కేంద్ర వ్యవసాయశాఖ ప్రోత్సహిస్తున్నాయి. కంపెనీల చట్టం కింద నమోదయ్యే ఈ సంస్థల్లో పంటలు పండించే, పాడి రైతులే భాగస్వాములు, యజమానులు. వారి ఉత్పత్తులను వారే నేరుగా అమ్మవచ్చు, ఇతర రైతుల నుంచి కొనవచ్చు. పంటలు పండించడంతో ఆగకుండా వాటి నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి సొంత 'బ్రాండు'తో విపణిలో విక్రయించుకోవచ్చు. ...మిగతా 2లో

లాభాలు కురిపిస్తున్న జామపండ్లు

మా ప్రాంత రైతులతో జామ, మామిడి, సపోటా తదితర పండ్లతోటలు, కూరగాయలు సాగుచేయిస్తున్నాం. నేను స్వయంగా 30 ఎకరాల్లో జామ, నిమ్మ తోటలు వేశా. ఎకరాలో పండిన జామ పండ్లను మా ఎఫ్‌పీవోకి అమ్మడం వల్ల అన్ని ఖర్చులూ పోను రూ. 2 లక్షల దాకా ఆదాయం వచ్చింది. జామపండ్ల రసం తయారుచేసి సీసాల్లో అన్నీ ప్రాంతాల్లో విక్రయిస్తున్నాం. అలాగే ఇతర పంటల నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేసి మేమే స్వయంగా విక్రయ కేంద్రాలు పెట్టి వినియోగదారులకు చేరవేస్తున్నాం. ఎఫ్‌పీవో విధానంతో రైతులకు ఆదాయం పెరిగింది.

– కె.కె.గణేశన్, ఛైర్మన్, ఆయకుడి ఎఫ్‌పీవో, దిండిగల్, తమిళనాడు

Eenadu Pg-1 (09-02-2019)

7.

పంటా మీదే.. పైసా మీకే

(మొదటి పేజీ తరువాయి)

రైతుల ఉత్పత్తుల సంస్థల ఏర్పాటు, పర్యవేక్షణకు కేంద్ర వ్యవసాయశాఖలో ప్రత్యేకంగా 'చిన్న రైతుల వ్యవసాయ వాణిజ్య కూటమి'(ఎస్ఎఫ్ఏసీ) ఏర్పాటయ్యింది. 800 నుంచి 1000 మంది వరకూ రైతులు భాగస్వాములుగా ఉన్న ఎఫ్‌పీవోలు పలు రాష్ట్రాల్లో లాభాల బాటలో నడుస్తూ రైతులకు నికర ఆదాయాన్ని సమకూర్చుతున్నాయి. వీటిపై ప్రభుత్వ పరంగా ఎలాంటి ఆంక్షలు లేవు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 783 ఎఫ్‌పీవోల్లో 8 లక్షల మంది సన్న, చిన్నకారు రైతులు సభ్యులుగా చేరారు. మరో 114 నమోదు దశలో ఉన్నాయని ఎస్ఎఫ్ఏసీ వెల్లడించింది.

ఎఫ్‌పీవోలు ఏం చేస్తాయంటే...

ప్రతీ 10-12 గ్రామాలకు కలిపి ఒక ఎఫ్‌పీవో ఉంటుంది. దాని పరిధిలో ప్రతీ గ్రామంలో 15-20 మంది రైతులతో 'రైతుల ఆసక్తి సంఘం' (ఎఫ్ఐజీ) ఏర్పాటవుతుంది. పంటరుణాలు, సాగుకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక పరిజ్ఞానం, యంత్రాలన్నీ ఎఫ్‌పీవోసమకూరుస్తుంది. గ్రామంలో ఏ పంటను ఎవరు సాగుచేయాలి, విత్తనోత్పత్తి, పరస్పర సమాచార మార్పిడి వంటివన్నీ ఎఫ్ఐజీ స్థాయిలో జరుగుతాయి. గుజరాత్‌లో 'గుజ్‌ప్రో', మధ్యప్రదేశ్‌లో 'మధ్యభారత్' వంటి బ్రాండ్లలో అక్కడి ఎఫ్‌పీవోలు రైతులకు సేవలందిస్తున్నాయి. ఎఫ్‌పీవో ఏర్పాటుకు రూ.15 లక్షల వరకూ ఎస్ఎఫ్ఏసీ సమకూర్చుతుంది. అంతే మొత్తాన్ని రైతులు తమ వాటాగా పెట్టాలి. రైతులు ఎంతవాటా ఇవ్వగలిగితే ఎస్ఎఫ్ఏసీ అంతే మొత్తాన్ని ఇస్తుంది. దీంతో పాటు బ్యాంకు నుంచి రూ.కోటి వరకూ రుణం ఇప్పించడానికి పూచీకత్తు ఇస్తుంది.

సాగు వ్యయం తగ్గుదల

- రైతుల తరఫున విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వంటి వాటిని టోకు ధరకు వాటి తయారీ కంపెనీలతో నేరుగా ఎఫ్‌పీవో బేరమాడి కొనడం వల్ల ధరలు తగ్గి సాగు వ్యయంలో 10 శాతానికి పైగా మిగులుతోంది.
- ఉదాహరణకు ఓ కంపెనీ తయారుచేస్తున్న కాంప్లెక్స్ ఎరువు 19:19:19 బస్తా గరిష్ఠ చిల్లర ధర విపణిలో రూ.2200 ఉంది. అదే ఎరువును ఎఫ్‌పీవో తరఫున రూ.1950కే కొన్నారని ఎస్ఎఫ్ఏసీ తెలిపింది. దీనివల్ల ఒక్కో బస్తాపై రైతుకు రూ.250 మిగిలింది.
- రైతు నుంచి వినియోగదారుడికి చేరేలోగా 30 శాతం వరకూ పండ్లు, కూరగాయలు పాడవుతున్నాయి. ఇలా పాడయ్యే వాటి విలువ దేశం మొత్తం మీద రూ.40,811 కోట్లుగా ఉంటుందని అంచనా. రైతులకు సమష్టిగా ఆహారశుద్ధి, నిల్వ సదుపాయాలుంటే ఈ సొమ్ము మిగులుతుంది. ఎఫ్‌పీవోలు దీనికో చక్కటి పరిష్కార మార్గం చూపుతున్నాయి.

ఆవుపేడ విభూతి కిలో రూ.240

ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు ఎస్.కె. భగవతి. తమిళనాడులోని కోయంబత్తూరుకు సమీపంలోని పొలాచ్చిలో 'కర్పగ వృక్షం కోకోనట్ రైతుల ఉత్పత్తుల సంస్థ' ఛైర్మన్. ఆయన చేతిలో ఉన్నది దేశవాళీ ఆవుపేడతో తయారు చేసిన విభూతి డబ్బాలు. కిలో రూ.240కి దేశ వ్యాప్తంగా విక్రయిస్తున్నారు. యోగాకేంద్రాల వద్ద, పూజల సమయంలో దీనికి అధిక గిరాకీ. రైతులు సొంత ఆవుల పేడను సేకరించి విభూతిగా మార్చి ఎఫ్‌పీవోకు కిలో రూ.200 చొప్పున విక్రయిస్తున్నారు. దాన్ని ప్యాక్ చేసి పన్నులు చెల్లించి రూ.240 చొప్పున విపణిలో అమ్ముతున్నారు. ఇదే కాకుండా దేశవాళీ గోవుల మూత్రం కూడా ఆదాయ వనరే. 5 లీటర్ల ఆవు మూత్రాన్ని డిస్టిలర్ విధానంలో శుద్ధి చేస్తే ఒక లీటరు పరిశుభ్ర నీరు వస్తుంది. రైతులు సొంతంగా దీనిని తయారుచేసి లీటరు రూ.160కి ఎఫ్‌పీవోకు ఇస్తున్నారు. దానిని సంస్థ రూ.180కి విక్రయిస్తుంది. ఔషధ విలువలున్నందున ఆవు మూత్రానికి మంచి గిరాకీ ఉంటోంది.

కర్పగవృక్షం ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో తయారైన ఆవుపేడ విభూతిని చూపుతున్న భగవతి

లీటరు వేరుశనగ నూనె రూ.250

ఈ చిత్రంలో కనిపిస్తున్న వేరుశనగ నూనె లీటరు ధర రూ.250. మేలైన వేరుశనగ గింజలను రైతుల నుంచి కిలోకి రూ.వంద చెల్లించి 'ఆయకుడి ఎఫ్‌పీవో' కొనుగోలు చేస్తుంది. 2.15 కిలోల పల్లీల నుంచి లీటరు నూనె, కిలోన్నర వేరుశనగ చెక్క వస్తుంది. నూనె లీటరు రూ.250కి, చెక్క (కిలోరూ.40 చొప్పున) అమ్మితే కిలోన్నరకు రూ.60 వస్తోంది. మొత్తమ్మీద అన్ని ఖర్చులు పోను రైతుల ఉత్పత్తుల సంస్థకు లీటరుకు రూ.50 నుంచి 60 దాకా మిగులుతుంది. స్వచ్ఛమైన నూనె అని ధర ఎక్కువైనా ప్రజలు కొంటున్నారు.

Eenadu Pg-2 (09-02-2019)

8.

'వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తున్న ప్రభుత్వాలు'

నాంపల్లి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలంగాణ అగ్రికల్చరల్ కో ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ ముఖ్య కార్యదర్శి పార్థసారథి అన్నారు. రెడ్‌హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో శుక్రవారం ఫిక్కీ సహకారంతో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఫర్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్ అనే అంశంపై ఎస్ఎఫ్ఏసీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్థవంతమైన సంప్రదింపులు, ఆలోచనలను చేయడం ద్వారా కొత్త ప్రణాళికలు వ్యూహాలను రూపొందించి రైతుల ఆదాయం పెంచడమే తమ లక్ష్యమన్నారు. ఇలాంటి సదస్సులు రైతులు స్థిరత్వం పొందడానికి దోహదపడుతాయని పేర్కొన్నారు.

అగ్రి బిజినెస్ అనేది వ్యవసాయ రంగంలో ఒక ప్రధానమైన భాగం. ఇందులో అగ్రిప్రెన్యూర్లు రైతులతో సమర్థవంతంగా అనుసంధానమై వ్యవసాయం, చేపల పెంపకం, పశువుల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి వాటిలో ప్రైమరీ ప్రాసెసింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ మేనేజ్‌మెంట్ కార్యకలాపాలను జరుపవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏసీ ఎండీ నీల్ కమల్ దర్బారీ, కామతన్ ఫార్మ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ ప్రవేష్ శర్మ, ఎస్ఎఫ్ఎసి టీమ్ లీడర్ రాకేష్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

9. Sakshi Pg-13 (09-02-2019)

ఆంధ్రాబ్యాంక్, ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకుతో ఎస్ఎఫ్ఏసీ ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): రైతుల ఆదాయాన్ని రెండింతలు చేయడంలో రైతు ఉత్పత్తి సమాఖ్యల పాత్రపై శుక్రవారంనాడు ఫ్యాప్సీలో స్మాల్ ఫార్మర్స్ అగ్రిబిజినెస్ కన్సార్షియం (ఎస్ఎఫ్ఏసీ) సదస్సును నిర్వహించింది. ఫిక్కీ, అపెడాతో కలిసి రిటైలర్లు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్లలో అవగాహన కల్పించే నిమిత్తం ఈ సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంధ్రాబ్యాంకు, ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంకుతో ఎస్ఎఫ్ఏసీ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సదస్సులో పాల్గొన్న తెలంగాణ వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ సీ పార్థసారథి మాట్లాడుతూ.. వ్యవసాయం, చేపలు, పశువుల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో మరింత ప్రగతిని సాధించాలన్నారు. ప్రాథమిక ప్రాసెసింగ్, పోస్టు హార్వెస్టింగ్‌లో యాజమాన్య పద్ధతులు అవలంభించాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తిని పెంచగలిగినప్పటికీ దానికి సరైన ధర సాధించలేకపోతున్నామన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు కోసం రైతు ఉత్పత్తి సంస్థలు పనిచేయాలని సూచించారు. గిడ్డంగుల నిర్మాణంలో అన్ని రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శమని పార్థసారథి అన్నారు. 25 లక్షల ఆక్యుపెన్సీతో దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోందన్నారు.

10. Andhra Jyothi Pg-11 (09-02-2019)

తెలంగాణ పథకాలను అనుకరిస్తున్న గుజరాత్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రం అమలుచేస్తున్న పథకాలను గుజరాత్ రాష్ట్రం అనుకరిస్తున్నదని వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సీ పార్థసారథి తెలిపారు. ముఖ్యంగా గిడ్డంగుల నిర్మాణం, వాటి నిల్వసామర్థ్యం విషయంలో గుజరాత్ రాష్ట్రంతో మనం పోటీ పడుతున్నామని తెలిపారు. సచివాలయంలో శుక్రవారం ఆయన గుజరాత్ నుంచి వచ్చిన ఆ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్‌నందన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, మన కూరగాయలు.. పథకాలపై పార్థసారథి ఆయనకు వివరించారు. తెలంగాణలో 56 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో సైంటిఫిక్‌గా గిడ్డంగులను నిర్మించుకున్నామని వివరించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్‌శాఖ సంచాలకులు లక్ష్మీబాయి, మార్క్‌ఫెడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండీ భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

11. Namasthe Telangana Pg-4 (09-02-2019)

రైతు ఉత్పత్తులకు మార్కెటింగ్

- అన్నదాతల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం
- ఫిక్కీ, ఏపీఈడీఏ సదస్సులో పార్థసారథి

రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీభవన్‌లో ఫిక్కీ, ఏపీఈడీఏ సదస్సులో ప్రసంగిస్తున్న పార్థసారథి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ, తెలుగుయూనివర్సిటీ: చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు రైతు ఉత్పత్తి కేంద్రాలు (ఎఫ్‌పీవో)లు ఎంతో ఉపయోగపడతాయని వ్యవసాయ, సహకారశాఖ ముఖ్యకార్యదర్శి సీ పార్థసారథి తెలిపారు. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపు మేరకు రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించేందుకు ఎస్‌ఎఫ్‌ఏసీ, ఫిక్కీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. శుక్రవారం రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీభవన్‌లో ఫిక్కీ, ఏపీఈడీఏ సహకారంతో నిర్వహించిన 'ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ఫర్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో వ్యవసాయం స్వయంసమృద్ధి సాధించి ప్రజా అవసరాలను తీర్చడంతోపాటు వ్యవసాయ వాణిజ్యంలో ప్రధానపాత్ర పోషిస్తున్నదన్నారు. ఎక్కువగా చిన్న, సన్నకారు రైతులు ఉండటం, కమతాలు చిన్నవిగా ఉండటంతో ఉత్పత్తుల నుంచి విలువను గ్రహించలేకపోతున్నారని చెప్పారు. రైతు ఉత్పత్తి సంస్థలు ఆర్గనైజింగ్, ప్రాసెసింగ్ చేసి మార్కెటింగ్ సౌకర్యం కల్పించడం ద్వారా చిన్న, సన్నకారు రైతుల ఆదాయాన్ని రెట్టింపయ్యేలా చేస్తాయన్నారు. ఎఫ్‌పీవోల ఏర్పాటుతో చిన్న, సన్నకారు రైతులకు పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్లు మెరుగుపర్చుకోవచ్చని తెలిపారు. రైతు ఉత్పత్తి సంస్థల ఏర్పాటుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ సహకరిస్తున్నదన్నారు. రాష్ట్రంలో 2019 ఆగస్టు 31 నాటికి 8.82 లక్షల మంది రైతులను రైతు ఉత్పత్తి సంస్థల్లో సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు పార్థసారథి పేర్కొన్నారు. ప్రస్తుతం 7.56 లక్షల మందిని గుర్తించి 44,467 ఫార్మర్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ (ఎఫ్‌ఐసీ)లను ఏర్పాటుచేశామని, ఈ ఎఫ్‌ఐసీలు ఎఫ్‌పీవోలుగా ఏర్పడుతాయన్నారు. ప్రస్తుతం 783 ఎఫ్‌పీవోలు రిజిస్టర్ అయ్యాయని, మరో 114 ఎఫ్‌పీవోలు ప్రతిపాదనల దశలో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కామతాన్ ఫార్మ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, సీఈవో ప్రవేశ్‌శర్మ, ఎస్‌ఎఫ్‌ఏసీ మేనేజింగ్ డైరెక్టర్ నీల్‌కమల్ దర్బారి, ఎస్‌ఎఫ్‌ఏసీ టీంలీడర్ రాకేశ్ శుక్లా పాల్గొన్నారు.

Namasthe Telangana Pg-4 (09-02-2019)

12.

చిన్న కమతాలతోనే లాభం

- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఎంతో అవసరం
- ఫిక్కీ ఆంధ్రాబ్యాంకు సంయుక్త సదస్సులో పార్థసారథి

హైదరాబాద్, ఆంధ్రప్రభ : చిన్న కమతాలతోనే వ్యవసాయ రంగం అభివృద్ధివైపు పయనిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి తెలిపారు. ఆ దిశగా రైతుల దృష్టిని మరల్చి ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్యాన్ని చేరుకునేందుకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. వ్యవసాయ రంగం లాభదాయకంగా మారినపుడే అగ్రి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారని అభిప్రాయపడ్డారు. 'రైతుల ఆదాయం రెట్టింపు - రైతు ఉత్పత్తి సంస్థల భాగస్వామ్యం' అనే అంశంపై శుక్రవారం ఫ్యాప్సీలో ఫిక్కీ, ఆంధ్రాబ్యాంకు, ప్రగతి గ్రామీణ బ్యాంకు సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయం, చేపల పెంపకం, పశువుల పెంపకం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోస్టు హార్వెస్టింగ్ మేనేజ్‌మెంట్ తదితర రంగాలు ఒకదానికి మరొకటి అనుసంధానంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 1నుంచి మార్కెటింగ్ శాఖలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఎఫ్‌పీవో సెల్‌ను ఏర్పాటు ఏర్పాటు చేస్తున్నందున వ్యవసాయ ఆధారిత పరిశ్రమ రంగం ఆశాజనకంగా మారుతుందని అన్నారు. 1975లో సగటున ఒక్కో రైతుకు ఏడున్నర ఎకరాల భూమి ఉండేదని, ఆ తర్వాత 1985 నాటి రైతు సగటు భూవిస్తీర్ణం 5 ఎకరాలకు చేరిందన్నారు. ప్రస్తుతం అది రెండున్నర ఎకరాలకు స్థిరపడిందని పార్థసారథి తెలిపారు. అందుబాటులోకి వచ్చిన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయోత్పత్తులు పెరిగాయి కానీ అందుకు తగిన మద్దతు ధరలు రావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఏసీ మేనేజింగ్ డైరెక్టర్ నీల్‌కమల్ దర్బారీ, ఫిక్కీ అగ్రికల్చరల్ డివిజన్ సీఈవో ప్రవేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

Andhra Prabha Pg-2 (09-02-2019)

13.

రైతుల ఆదాయం రెట్టింపు కోసం రైతు ఉత్పత్తి సంస్థలపై సదస్సు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి / హైదరాబాద్, ఫిబ్రవరి 8: అ గ్రిబిజినెస్ అనేది వ్యవసాయ రంగంలో ఒక ప్రధానమైన భాగం, ఇందులో అగ్రిపెన్యూర్లు రైతులతో సమర్థవంతంగా అనుసంధానమై వ్యవసాయం,చేపల పెంపకం,పశువుల పెంపకం,ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైనవాటిలో ప్రైమరీ ప్రాసెసింగ్,ఫోస్ట్-హార్వెస్ట్ంగ్ మేనేజ్‌మెంట్ కార్యకలాపాలను జరపే విషయంలో ఆంధ్రా బా ్యంక్,ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్‌లతో ఎస్ఎఫ్ఎసి అవగాహన ఒప్పందం చేసుకుంది.

గ్రేడింగ్, ప్యాకింగ్, కోల్డ్ చెయిన్ మొదలైనవాటిలో వారు కీలక పాత్ర పోషించి వృధాను తొలగించడం ద్వారా మెరుగైన నాణ్యతతో ఉత్పత్తికి మంచి విలువనున జోడించవచ్చునని సదస్సు అభిప్రాయపడింది. రైతుల ఆదాయం రెట్టింపు కోసం రైతు ఉత్పత్తి సంస్థలు(ఎఫ్‌పిఓ)పై ఫిక్కీ ఎపిఇడిఎ సహాకారంతో శుక్రవారం హైదరాబాద్‌లో సదస్సు జరిగింది. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ఫర్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్‌పై నిర్వహించిన ఈ సదస్సును తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్ధసారధి ప్రారంభించారు.

14. Vaartha Pg-15 (09-02-2019)

రైతు ఆదాయం పెంచడమే లక్ష్యం

నవతెలంగాణ-బంజారాహిల్స్

రైతు ఆదాయాన్ని, ఉత్పత్తిని పెంచడమే ఎఫ్‌పీఓ, ఫిక్కీ(ఏపీఈడీఏ) లక్ష్యమని అగ్రి కల్చర్ డివిజన్ అడ్వైజర్ ప్రవేష్ శర్మ అన్నారు. ఎఫ్‌పీఓ, ఫిక్కీ సహకారంతో బంజారా హిల్స్‌లోని ప్రముఖ హోటల్లోని ఎఫ్‌టీపీసీసీఐ హాల్లో శుక్రవారం వ్యవసయంలో మార్పుపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం ద్వారా వ్యాపారం ఏ విధంగా పెంచుకోవచ్చో వివరించారు. అగ్రి ప్రెన్యూర్‌లో రైతులతో సమర్థవంతంగా అనుసంధానం చేస్తూ వ్యవసాయ అభివద్ధికి తోడ్పడుతుందన్నారు. ముఖ్యంగా చేపలు, పశువుల పెంపకంపై అవగాహన కల్పిస్తూ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైమరీ ప్రాసెసింగ్ మొదలైన వాటి మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కో-ఆపరేషన్(ఏపీసీ) ప్రిన్సిపల్ సెక్రెటరీ సి.పార్థసారథి ఐఏఎస్, ఫిక్కీ ఎండీ నీల్ కమల్ దర్బారీ పాల్గొన్నారు.

15. Nava Telangana Pg-10 (09-02-2019)

ఎఫ్‌పిఒల్లో 8.82 లక్షల మంది

ఆగస్టు 31 నాటికి లక్ష్యం : పార్థసారథి

మన తెలంగాణ/హైదరాబాద్: వచ్చే ఆగస్టు 31వ తేదీ నాటికి 8.82 లక్షల మంది రైతులను రైతు ఉత్పత్తి సంస్థ(ఎఫ్‌పిఒ)ల్లో సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి తెలిపారు. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లోని ఫ్యాప్సీ భవన్‌లో శుక్రవారం ఫిక్కీ, ఎపిఇడిఎ సహాకారంతో నిర్వహించిన "ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ఫర్ డబులింగ్ ఫార్మర్స్ ఇన్‌కమ్' అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు పార్థసారథి ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రస్తుతం 7.56 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులను గుర్తించి 44,467 ఫార్మర్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ (ఎఫ్‌ఐసి)లను ఏర్పాటు చేశారు. ఈ ఎఫ్‌ఐసిలు ఎఫ్‌సిఒలుగా ఏర్పడుతాయన్నారు. చిన్న, సన్నకారు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు రైతు ఉత్పత్తి కేంద్రాలు (ఎఫ్‌పిఓ)లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 2022 నాటికి వ్యవసాయ ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపునకు అనుగుణంగా రైతు ఉత్పత్తి సంస్థలను ప్రోత్సహించెందుకు ఎస్‌ఎఫ్‌ఎసి, ఫిక్కీలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చిన్న, సన్నకారు రైతుల ఉత్పత్తులకు రైతు ఉత్పత్తి సంస్థలు ఆర్గనైజింగ్ చేయడం వలన వారి ఉత్పత్తులకు ప్రాసెసింగ్ ద్వారా మార్కెటింగ్ కొనుగోలు చేసి ఆర్థిక సహాకారం పొందుతారని చెప్పారు. కార్యక్రమంలో కామతాన్ ఫార్మ్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ ప్రవేష్ శర్మ, ఎస్‌ఎఫ్‌ఎసి ఎం.డి నీల్‌కమల్ దర్బారి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బాటలో గుజరాత్

తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలను గుజరాత్ రాష్ట్రం కూడా అనుకరించడం అభినందనీయమని వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి. పార్థసారథి అన్నారు. ముఖ్యంగా గిడ్డంగుల నిర్మాణం, వాటి అక్యుపెన్సీ విషయంలో రాష్ట్రంతో పోటీ పడుతున్నారన్నారు. సచివాలయంలో శుక్రవారం ఆయన గుజరాత్ నుంచి వచ్చిన ఆ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ నందన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు బంధు, రైతుబీమా, మన కూరగాయలు పథకాలపై పార్థసారథి ఆయనకు వివరించారు. తెలంగాణలో 56 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంలో సైంటిఫిక్‌గా గిడ్డంగులను నిర్మించుకున్నామన్నారు. అందులోనూ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 25 లక్షల మెట్రిక్ టన్నుల ఆక్యుపెన్సీతో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతుందన్నారు. అదే గుజరాత్ 35 లక్షల మెట్రిక్ టన్నుల ఆక్యుపెన్సీతో 99 శాతం ఆక్యుపెన్సీని సాధించిందన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ శాఖ సంచాలకురాలు లక్ష్మీబాయి, మార్క్‌ఫెడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎం.డి భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

16.

Mana Telangana Pg-3 (09-02-2019)

శుక్రవారం హైదరాబాద్ ఫ్యాప్సీలో ఫిక్కీ, ఎస్ఎఫ్ఏసీ సదస్సులో మాట్లాడుతున్న వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి

రైతు సంఘటితమైతేనే రాబడి రెట్టింపు

వ్యవసాయ, సాగునీటి రంగాలకు ప్రభుత్వ ప్రాధాన్యం

- ఎక్కువ భూమి చిన్న, సన్నకారు రైతులు చేతుల్లోనే ఉంది
- ఫిక్కీ, ఎస్ఎఫ్ఏసీ వ్యవసాయ సదస్సులో పార్థసారథి

హైదరాబాద్, వెలుగు:

వ్యవసాయ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని, పంట ఉత్పత్తులు, దిగుబడిని పెంచి రైతుల ఆదాయం రెట్టింపయ్యేందుకు కృషి చేస్తుందని వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ ఫ్యాప్సీలో ఫిక్కీ, ఎస్ఎఫ్ఏసీ నిర్వహించిన వ్యవసాయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో వ్యవసాయ రంగానిదే కీలకపాత్ర అన్నారు. 55 శాతం మందికి వ్యవసాయమే ఉపాధి అని, 17.1 శాతం ఆదాయం ఆ రంగం నుంచే వస్తోందని అన్నారు. ఎక్కువ భూభాగం చిన్న, సన్నకారు రైతుల చేతుల్లోనే ఉందన్నారు. రైతులు అసంఘటితంగా ఉన్నందునే పంటకు సరైన గిట్టుబాటు ధరలు రావడం లేదన్నారు. రైతులను సంఘటిత పరిస్తే వారి ఆదాయం రెట్టింపు అవుతుందని ఆయన అన్నారు. జనవరి 31 నాటికి 8.82 లక్షల మంది రైతులను సంఘటిత పరిచామని, అందులో 7.56 లక్షల మంది చిన్న, సన్నకారురైతులేనని అననారు. 44,467 రైతు సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. గతంలో రైతులకు సగటున ఏడున్నర ఎకరాలుండగా, ఇప్పుడు రెండున్నర ఎకరాలకు తగ్గిందన్నారు. ఇంత తక్కువ కమతాల్లో ఉత్పత్తిని పెంచడం కష్టమని, అందుకే ప్రత్యామ్నాయంగా పంట కాలనీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వ్యవసాయంతో పాటు సాగునీటి రంగానికీ ప్రాధాన్యమిస్తున్నామన్నారు. నాణ్యమైన విత్తనాలను అభివృద్ధి చేయడంతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్నామన్నారు. రైతులకు పెట్టుబడి సాయం, వ్యవసాయ యాంత్రీకరణ, రుణాలు, రైతు బీమా వంటి వాటిని అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 68 శాతం విస్తీర్ణంలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలు పండిస్తున్నారని, మామిడి, పొగాకు తదితర పంటల సాగూ జరుగుతోందని చెప్పారు. గిట్టుబాటు ధర, యాంత్రీకరణ, మార్కెటింగ్‌లో మరిన్ని సంస్కరణలు వచ్చినప్పుడే రైతుకు సరైన న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.

మన గిడ్డంగుల సంస్థ దేశంలోనే టాప్

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ 102శాతం ఆక్యుపెన్సీతో మూడేళ్లుగా దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పార్థసారథి గుర్తు చేశారు. ధాన్యం సేకరణ, రవాణా విధానాల అధ్యయనానికి రాష్ట్రానికి వచ్చిన గుజరాత్ గిడ్డంగుల సంస్థ ఎండీ సంజయ్‌నందన్..పార్థసారథితో శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి చేపట్టిన రైతు బంధు, రైతు బీమా, మన కూరగాయలు తదితర పథకాలు అమలవుతున్న విధానాలను పార్థసారథి ఆయనకు వివరించారు. గిడ్డంగుల సంస్థలో 56లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ సామర్థ్యం ఉందన్నారు. ఈ సమావేశంలో మార్కెటింగ్‌శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, గిడ్డంగుల సంస్థ ఎండీ భాస్కరచారి , మార్క్‌ఫెడ్, హాకా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

Velugu Pg-7 (09-02-2019)

17.

రైతు ఆదాయం రెట్టింపు ప్రక్రియలో

ఎఫ్‌పిఓల పాత్ర అభినందనీయం

వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి పార్థసారథి

ప్రజాపక్షం / హైదరాబాద్ : రైతు ఆదాయం 2022నాటికి రెట్టింపు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రకియలో ఎఫ్‌పిఓ(ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్)ల పాత్ర అభినందనీయమని వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి పార్థసారథి అన్నారు. శుక్రవారం ఫ్యాప్సిలో ' ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ ఫర్ డబ్లింగ్ ఫార్మర్స్ ఇన్‌కం' అనే అంశంపై కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం పాత్ర ముఖ్యమైనదన్నారు. 55శాతం జనాభాకు ఈ రంగమే ఉపాధి కల్పిస్తోందని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఎక్కువ చిన్న, సన్నకారు రైతులే ఉన్నారన్నారు. వారు పండించే వ్యవసాయ ఉత్తత్తుల విలువను తెలుసుకుంటున్నారని చెప్పారు. వ్యవసాయం విలువను తెలుసుకునేలా ఎఫ్‌పిఒలు రైతులను చైతన్య పర్చడంలో సఫలమవుతున్నాయన్నారు. రైతులకు అధికాదాయం వచ్చే పంటలు వేసుకోవడం దగ్గర నుంచి వారు పండించిన

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు వచ్చేలా మార్కెటింగ్ చేసుకోవడంలోనూ ఎఫ్‌పిఓలు విశేషంగా కృషిచేస్తున్నాయని చెప్పారు. ఈ దిశగా వారు చేస్తున్న పనిలో వారికి అనేక సవాళ్లు ఎదురవుతున్నాయన్నాయన్నారు. పెట్టుబడులను పెంచడం, సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ ఇన్‌పుట్స్ వంటి అంశాలలో వారికి ఎదురవుతున్న సవాళ్లను అధిగమించుకుంటూ పోతున్నారన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఎఫ్‌పిఒలను రైతుల సంక్షేమం కోసం ఏర్పాటుచేస్తోందన్నారు. ఈ ఏడాది జనవరి 31వరకు ఎఫ్‌పిఓలలో 8.82లక్షల రైతులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకోగా 7.56లక్షల చిన్న, సన్నకారు రైతులను గుర్తించడం జరిగిందన్నారు. వీరితో 44,467 ఫార్మర్ ఇంటరెస్ట్ గ్రూప్స్(ఎఫ్ఐజి)లు ఏర్పడ్డాయని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 783 ఎఫ్‌పిఒలు రిజిస్టర్ అయ్యాయని, మరో 114 ఎఫ్‌పిఒల రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎసి ఎండి నీల్‌కమల్ దర్బారీ, టీం లీడర్ రాకేష్ శుక్లా, ఎఫ్‌పిఒలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

18. **Praja Paksham Pg-11 (09-02-2019)**

किसानों की दोगुनी आय को लेकर अधिवेशन आयोजित

तेलंगाना एग्रीकल्चर मार्केटिंग डिपार्टमेंट शुरू करेगा एफपीओ सेल : सी. पार्थसारथी

हैदराबाद, 8 फरवरी
(श्रद्धा विजयलक्ष्मी)

लघु कृषक व्यापार संघ (एसएफएससी) द्वारा आज किसानों की आय को प्रोत्साहन देने के लिये अधिवेशन का आयोजन फिक्की तथा अपेडा के सहयोग से रेड हिल्स में आयोजित किया गया। 'फार्मर्स प्रोड्यूसर ऑर्गनाइजेशंस फॉर डबलिंग फार्मर्स इनकम' विषयक कार्यक्रम में किसानों से जुड़े हितों की ध्यान देने के लिये राज्य सरकारों, वित्तीय संस्थानों, खुदरा व्यवसायियों तथा कृषक संगठनों को व्यापक रूप से जागरूक करने तथा नीति निर्धारण की बात कही गई।

अधिवेशन के उद्घाटन सत्र में तेलंगाना सरकार के प्रधान सचिव सी. पार्थसारथी, एसएफएससी की मैनेजिंग डायरेक्टर नीलकमल दरबारी, कामातन फार्म टेक प्राइवेट लिमिटेड के सीईओ व फिक्की एग्रीकल्चर डिवीजन के परामर्शदाता तथा एसएफएससी के टीम लीडर राकेश शुक्ला उपस्थित थे। अवसर पर एसएफएससी द्वारा आंध्रा बैंक तथा आंध्रा प्रगति ग्रामीण बैंक के साथ समझौता भी किया गया।

नीलकमल दरबारी ने अधिवेशन की प्रासंगिकता पर चर्चा करते हुए कहा कि देश का ध्यान सदैव इस बात पर रहा है कि किस प्रकार कृषि तथा खाद्यान के क्षेत्र में आत्मनिर्भरता लाई जाए। इसका कारण है कि यहाँ बड़ी मात्रा में खाद्यान का आयात किया जाता रहा है। कृषि आत्मनिर्भरता तथा हरित क्रांति के लिये देश में निसंदेह समुचित कदम उठाये गये, लेकिन किसानों के हितों की ओर उतना ध्यान नहीं दिया गया। पिछले 4-5 सालों से कृषि तथा कृषकों से जुड़ी नीतियों की ओर फोकस किया जा रहा है। उन्होंने कहा कि उत्पादन और उत्पादकता दोनों ही महत्वपूर्ण हैं, लेकिन इसके साथ ही कृषि में स्थिरता लाना भी जरूरी है। उन्होंने कहा कि उत्पादन में वृद्धि तो हुई है, लेकिन क्या चीजों के बढ़ते दामों के साथ किसानों की आय में भी इजाफा हुआ है? यह एक विचारणीय प्रश्न है। इसीलिये किस प्रकार किसानों की आय बढ़ाकर उनका जीवनस्तर बेहतर बनाया जा सकता है, इस दिशा में ध्यान देने की आवश्यकता है।

नीलकमल दरबारी ने कहा कि सभी राज्य सरकारों ने इसकी आवश्यकता को महसूस किया है। कृषकों को प्रोत्साहन देने के लिये विविध प्रकार की योजनाएँ भी चलाई जा रही हैं, लेकिन फार्मर्स प्रोड्यूसर ऑर्गनाइजेशंस (एफपीओ) मूमेंट भी बहुत निर्णायक है। यह एक क्रांतिकारी तथा मार्गदर्शन देने वाली अवधारणा है, जिसके माध्यम से किसानों के हितों के लिये कई कार्य किये जा सकते हैं। इसलिये एफपीओ मूमेंट को सहकारी आंदोलन की तरह सफल बनाने का प्रयास किया जाना चाहिए। एफपीओ मूमेंट का उद्देश्य देश में कृषि तथा किसानों की छवि को सकारात्मक रूप से परिवर्तित करना है।

सी. पार्थसारथी ने अधिवेशन के आयोजन की सराहना करते हुए कहा कि इस तरह फोरम द्वारा कृषि विकास तथा सुधार से जुड़े हितधारकों को एक मंच पर लाया जा सकता है। अधिवेशन का सबसे बड़ा पहलू छोटे किसानों को किस प्रकार लाभ पहुँचाना है। उन्होंने कहा कि वर्ष 1975 में तेलंगाना के किसान की औसत जोत 7.5 एकड़ थी। 1985 में यह जोत 5 एकड़ थी और वर्तमान में यह आँकड़ा 2.5 एकड़ औसत जोत का है। आने वाले समय में इसके और विभाजित होने की संभावना है। उन्होंने कहा कि इन छोटी-छोटी जोतों द्वारा किस प्रकार कृषि को प्रोत्साहन दिया जाए, इसके लिये राज्य सरकार के पास एफपीओ जैसा कोई मंच नहीं है। साथ ही सर्वश्रेष्ठ एफपीओ के साथ सौदा करने के लिये कोई सुनिश्चित तंत्र भी नहीं है। अगर राज्य सरकारों के पास इस प्रकार का तंत्र हो, तो एफपीओ का बेहतर लाभ उठाया जा सकता है। उन्होंने एफपीओ मूमेंट की सफलता के लिये एसएफएससी तथा नाबार्ड जैसे संस्थानों की मुख्य भूमिका की बात भी कही। सी. पार्थसारथी ने कहा कि तेलंगाना के एग्रीकल्चर मार्केटिंग डिपार्टमेंट द्वारा 1 अप्रैल, 2019 से पूर्व एफपीओ सेल को शुरू किया जाएगा।

19. **Hindi Milap Pg-15 (09-02-2019)**

ఉత్పత్తి సంస్థలతో రెట్టింపు ఆదాయం

సాక్షి, హైదరాబాద్: రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న కేంద్రం పిలుపునకు అనుగుణంగా రైతు ఉత్పత్తి సంస్థలు ప్రోత్సహించేందుకు ఎస్ఎఫ్ఏసీ, ఫిక్కీ చేస్తున్న కృషి అభినందనీయమని వ్యవసాయ, సహకారశాఖ ముఖ్యకార్యదర్శి సి.పార్థసారథి పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతు సమస్యల పరిష్కారానికి రైతు ఉత్పత్తి కేంద్రాలు(ఎఫ్పీవో)లు ఉపయోగపడతాయన్నారు. ఫ్యాప్సీ భవన్‌లో శుక్రవారం ఫిక్కీ , ఏపీ ఈడీపీ సహకారంతో నిర్వహించిన 'రెట్టింపు ఆదాయం కోసం రైతు ఉత్పత్తుల సంస్థలు'అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 2017-18లో భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషించిందని, దేశ జనాభాలో 55% ప్రజలకు వ్యవసాయం ఉపాధి అవకాశం కల్పిస్తోందన్నారు. చిన్న, సన్నకారు రైతుల ఉత్పత్తులను రైతు ఉత్పత్తి సంస్థలు ప్రాసెసింగ్, మార్కెటింగ్ చేయడం వలన ఆర్థికంగా మరింత లబ్ధి పొందుతారన్నారు. 2019 ఆగస్టు 31 నాటికి 8.82 లక్షల మంది రైతులను రైతు ఉత్పత్తి సంస్థల్లో సభ్యులుగా చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 7.56 లక్షల మంది చిన్న, సన్నకారు రైతులను గుర్తించి 44,467 ఫార్మర్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ (ఎఫ్ఐసీ)లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కామతాన్ ఫార్క్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, సీఈవో ప్రవేశ్ శర్మ, ఎస్ఎఫ్ఏసీ మేనేజింగ్ డైరెక్టర్ నీల్‌కమల్ దర్బారి, ఎస్ఎఫ్ఏసీ టీం లీడర్ రాకేశ్ శుక్లా, రైతు ఉత్పత్తి సంస్థలు, పరిశ్రమల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

20. Sakshi Pg-4 (09-02-2019)

21. THE TIMES OF INDIA
BUSINESS

Pvt sector too must encourage Farmer Producer Organizations

Hyderabad: With the government pitching for doubling of farmers' incomes, it has urged the private sector to not only support Farmer Producer Organizations (FPO) in the country by procuring from them but also identify clusters or regions where it can help set up these FPOs.

"There are around 5,000 FPOs in the country, we should work towards having 5,000 in every state… I feel it is not only towards having 5,000 in every state… I feel it is not only the responsibility of the government to support FPOs, even the private sector should chip in and help promote FPOs by procuring from them as well as supporting them under their CSR initiatives," Neelkamal *Darbari,* managing director, Small Farmers' Agribusiness Consortium (SFAC) a society promoted by ministry of agriculture and farmers welfare, said at the inaugural session of agriculture and farmers welfare, said at the inaugural session of 'Farmer Producer Organizations for Doubling Farmers Income,' here on Friday.

More FPOs will help farmers realise better incomes, manage market uncertainties and shortcomings of smallholding farms in the country, Darbari said, adding that the FPO model has the potential to replicate the success of the cooperative society movement in the country.

Hailing the concept of FPOs, C Parthasarathy, principal secretary, agriculture department, Telangana, pointed out the land holdings of farmers in Telangana have been shrinking, which means they have been becoming unviable.

“In 1975 the average farm holding was 7.5 acres, in 1985 it was 5 acres and today it is just 2.5 acres and further division of land is a possibility in future...how can we sustain farming through such small holdings… We have increased agri production, but it is not fetching the right price. For this we should assess the market to know which crop fetches what price. Also, if farmers join hands, they can bargain for a better price,” he added.

Pointing out that currently, the agricultural departments of most states have no linkages with existing FPOs, he called for a mechanism that would allow agri departments to engage with FPOs for better outcomes.

“The central government has written to fertilizer companies to give their dealerships to FPOs. But the fact is that most state governments do not know about FPOs,” Darbari added.

https://timesofindia.indiatimes.com/business/india-business/pvt-sector-too-must-encourage-farmer-producer-organizations/articleshow/67907776.cms

22. UNI BREVITY ACCURACY SPEED — United News of India — India's Multi Lingual News Agency

HYDERABAD FEB 8 (UNI) APC & Principal Secretary, Agriculture Cooperation Department, Govt of Telangana, C. Parthasarathi, addressing gathering During FICCI & APEDA Organizing Conference on “Farmer Producer Organizations for Doubling Farmers’ Income” in Hyderabad on Friday.

http://www.uniindia.com/photoes/257325.html